


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY
5.7.2024

కరీంనగర్ KARIMNAGAR

పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 14 సంచిక (Issue): 10

వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• అరేబియన్ తీరం.. అభిమాన సంద్రం

## జగజ్జేతకు జనహారతి

విశ్వవిజేత విజయయాత్రకు ముంబైలో జననీరాజనం

టీ20 క్రికెట్ చాంపియన్‌కు అపూర్వ స్వాగతం

'మెన్ ఇన్ బ్లూ'కు 125 కోట్ల చెక్కు అందజేత

›14



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి తన తాజా రచనలను అందజేస్తున్న ప్రముఖ గేయ రచయిత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

## మీరు లేక ఆగమైతున్నం

బీఆర్ఎస్ పాలన పోతదనుకోలె.. కడుపులో పెట్టుకుని చూసుకున్నరు

పొరపాటుకు ప్రజలు బాధపడుతున్నరు.. కేసీఆర్‌తో అభిమానులు

ఎర్రవల్లికి పోటెత్తుతున్న ప్రజలు.. ప్రతిపక్షం శాశ్వతం కాదన్న కేసీఆర్

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): అన్నివర్గాలను కడుపులో పెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని బీఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పేర్కొన్నారు. రోజులానే గురువారం కూడా కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లిలోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యుత్తు, సాగు, తాగునీరు, వ్యవసాయం వంటి రంగాల్లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశచరిత్రలోనే మునుపెన్నడూ లేవని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని గుర్తుచేశారు. 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశంలో రైతురాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్‌తో కలిసి ›2వ పేజీలో

## తెలంగాణ తల్లికి ఎంత కష్టం!

రాజకీయరంగు పులిమి విగ్రహాన్ని కూల్చివేసేందుకు కాంగ్రెస్ యత్నం

అనుమతి లేదన్న సాకుతో విగ్రహం తొలగింపునకు అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి

అడ్డుకున్న కామారెడ్డిగూడెం ప్రజలు



జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలో తెలంగాణ తల్లి విగ్రహం కూల్చివేతకు యత్నిస్తున్న పంచాయతీ సిబ్బంది

జనగామ, జూలై 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని పదేపదే చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి నిజం చేయాలని కంకణం కట్టుకున్నట్టుగా ఉంది. నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి రాజకీయ రంగు పులిమి కూల్చివేసేందుకు కాంగ్రెస్ పెద్దలు విఫల యత్నం చేసినట్టు తెలిసింది. బీఆర్ఎస్ మండల కార్యదర్శి చింత రవి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ›12వ పేజీలో



గ్రూప్-2,3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరుద్యోగుల నిరసన

## నేడు నిరుద్యోగుల మార్చ్

### టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపు

జిల్లాల వారీగా పోరాట కమిటీలు.. బీఆర్ఎస్ సహా విపక్షాల మద్దతు

నిరసనలపై సర్కారు ఉక్కుపాదం.. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ): గ్రూప్ పోస్టుల సంఖ్య పెంచాలి.. గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి పాటించాలి.. జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి.. మెగా డీఎస్సీ ఇవ్వాలి.. జీవో 46 రద్దు చేయాలి.. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి.. తదితర డిమాండ్ల సాధనే లక్ష్యంగా నిరుద్యోగ యువత పోరుబాట పట్టింది. ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేస్తూ వస్తుండగా, శుక్రవారం ఏకంగా టీజీపీఎస్సీ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. 30 లక్షల మందితో 'నిరుద్యోగుల మార్చ్' నిర్వహిస్తున్నట్టు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ప్రకటించింది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగులు ›2వ పేజీలో

### గ్రూప్-1లో 1:100 అసాధ్యం

- నోటిఫికేషన్ల ప్రకారమే పోస్టుల భర్తీ: టీజీపీఎస్సీ
- నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోని వైనం
- కమిషన్ వైఖరిపై రగిలిపోతున్న ఉద్యోగార్థులు

›9

### గురుకుల విద్యార్థులు రోబోలా?

600 మంది 15నిమిషాల్లో కాలకృత్యాలు తీర్చుకోగలరా?

కామన్ టైంటేబుల్‌పై గురుకుల సిబ్బంది నిప్పులు

సత్వరమే జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్

›9

### ముహూర్తం

శుక్రవారం, సూర్యోదయం: 5-47, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం తిథి: అమావాస్య తెల్లవారుజామున 4-27 వరకు. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 4-07 వరకు. వర్జ్యం: పగలు 12-23 నుంచి పగలు 2-00 వరకు. రాహుకాలం: ఉదయం 10-42 నుంచి పగలు 12-20 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-24 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం పగలు 12-46 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-01 నుంచి రాత్రి 7-38 వరకు. పునర్వసు కార్తె రాత్రి 11-40 గంటలకు.

గిరాకీ కరువై.. పోషణ బరువై

## ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ఈఎంఐలు కట్టకపోవడంతో ఆటోలు లాక్కెళ్లిన ఫైనాన్స్ కంపెనీ ›12

మనస్తాపంతో స్వామి బలవన్మరణం

సిరిసిల్ల జిల్లా ధర్మారంలో విషాదం

## నిరుద్యోగం పైపైకి

జూన్‌లో 8 నెలల గరిష్ఠానికి ›12

దేశంలో 9.2 శాతానికి నిరుద్యోగిత

గ్రామీణ ప్రాంతాల్లో మరింత అధికం



ఢిల్లీలో గురువారం ప్రధాని మోదీని కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## బొగ్గు బ్లాకులు సింగరేణికే ఇవ్వాలి

- ఐటీఐఆర్‌ను పునరుద్ధరించండి.. 25 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- 'విభజన' హామీలు నెరవేర్చాలని ప్రధాని మోదీకి రేవంత్, భట్టి విజ్ఞప్తి

›10

### రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా



- పార్టీ మారినందుకే పదవికి రిజైన్ చేశా
- మిగతా వాళ్ల సంగతి వాళ్లే తేల్చుకోవాలి
- నమస్తే తెలంగాణతో కే కేశవరావు

›3

## మరి ఆరుగురు ఎమ్మెల్యేలు ఎప్పుడు?



ఎంపీ పదవికి కేకే రాజీనామాను స్వాగతిస్తున్నాం

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో రాహుల్ విఫలం

ఆయనకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

ఫిరాయింపులపై కాంగ్రెస్ మాటలను దేశం నమ్మదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ›3



పురుగుల మందు తాగి పొలంలోనే పడిపోయిన రైతు భద్రయ్యను కాపాడే ప్రయత్నంలో భార్య భాగ్యమ్మ

## చావుబతుకుల్లో మరో రైతు

ఖమ్మం జిల్లాలో ఆగని అన్నదాతల ఆక్రందన

- ప్రభాకర్ ఉదంతం మరువక ముందే మరో ఘటన
- తన భూమిని ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్‌నాయక్ ఆక్రమించాడని పురుగులమందు తాగిన భద్రయ్య
- పరిస్థితి విషమం, ఖమ్మం దవాఖానలో చికిత్స

కారేపల్లి, జూలై 4 : భూవివాదం కారణంగా ఖమ్మం జిల్లాలో మరోరైతు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఇదే జిల్లాలోని చింతకాని మండలం ప్రొద్దుటూరుకు చెందిన రైతు బోజెడ్ల ప్రభాకర్ బలవన్మరణం నుంచి తేరుకోకముందే ఇలాంటిదే మరో ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశమైంది. ఏకంగా ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్‌నాయక్ తన భూమిని ఆక్రమించాడని గురువారం ఓ రైతు పురుగుల మందుతాగాడు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబసభ్యులు ఖమ్మం దవాఖానలో చేర్పించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన పచ్చిపాల భద్రయ్యకు చెందిన ఎకరంన్నర భూమి విషయంలో మూడేండ్లుగా వివాదం ›10వ పేజీలో




## సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే



కాంగ్రెస్ హామీలు నిలబెట్టుకోవాలి

51శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

త్వరలోనే జిల్లాల వారీ సదస్సులు

ఆ తర్వాత ఉద్యమ కార్యాచరణ

- హక్కుల పరిరక్షణకు ఏ పోరాటానికైనా సిద్ధం
- ప్రభుత్వోద్యోగులపై దాడులను సహించేది లేదు
- అక్రమాస్తుల పేరిట ఏసీబీ కేసులు సరికాదు
- నగదురహిత, అపరిమిత వైద్యం అందించాలి
- రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపును ఒప్పుకోం ›2
- ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

## పాలుపోని పాడి రైతు

ఇష్టముంటే పాలుపోయండి.. లేదంటే లేదు

విజయ డెయిరీ అధికారుల బెదిరింపులు

గత ప్రభుత్వంలో 15 రోజులకోసారి చెల్లింపు

ప్రస్తుతం నెలలతరబడి రైతుకు అందని బిల్లులు

120 కోట్లకు పైగా పేరుకుపోయిన బకాయిలు

గేదెల రుణాలు చెల్లించలేకపోతున్న రైతులు

ఇంటిమీదికొస్తున్న బ్యాంకు అధికారులు ›11

ఆస్తులు జప్తుచేస్తామని హెచ్చరికలు



## సెలూన్ల కరెంట్‌కు సర్కార్ కటింగ్!

సెలూన్లు, లాండ్రీషాపుల సబ్సిడీ విద్యుత్తుపై నీలినీడ

250 యూనిట్ల సబ్సిడీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం

ప్రస్తుతం బిల్లు నుంచి మినహాయింపు కాని సబ్సిడీ

నిధులు ప్రకటించినా పైసా విదిల్చని కాంగ్రెస్ సర్కార్

100 కోట్ల పైనే బిల్లుల పెండింగ్

ఆందోళనలో రజకులు, నాయీబ్రాహ్మణులు

హైదరాబాద్, జూలై4 (నమస్తే తెలంగాణ): సెలూన్లు, లాండ్రీ షాపుల ఉచిత విద్యుత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. బీఆర్ఎస్ హయాంలో నాయీబ్రాహ్మణ, రజక వృత్తిదారుల కోసం తీసుకొచ్చిన 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం నేడు ఉత్త ముచ్చటగానే మారిపోతున్నది. సబ్సిడీ బిల్లుల చెల్లింపులో కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం, విద్యుత్తు అధికారుల వేధింపులతో లబ్ధిదారులు సతమతం అవుతున్నారు. విద్యుత్తు పంపిణీ సంస్థల అధికారులు వివిధ కొర్రీలతో వృత్తిదారులను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తున్నారు. ఫలితంగా ›11వ పేజీలో